విభజన ఉద్యమం ఉధృతం.. ఫలితం ఆరు సూత్రాల పథకం

అక్టోబర్ 14 తరువాయి

78. ఆరు సూత్రాల పథకాల్లోని అంశాలకు సంబంధించి సరికానిది?
ఎ. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధి కోసం ప్రణాళిక సంఘం ఏర్పాటు
బి. విద్యాసంస్థల్లో రాష్ట్రానికి అంత ఒకే విధానాన్ని, ఉన్నత వసతులు పెంచడానికి ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం స్థాపించాలి
సి. ఉద్యోగ నియామకాలు, సీనియారిటీ అండ్ ప్రమోషన్స్ వంటి విషయాల్లో ఉత్పన్నమయ్యే ఫిర్యాదులను పరిశీలించడానికి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను నియమించాలి
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) ఎ, బి, సి సరైనవి బి) ఎ, బి సరైనవి
సి) సి సరైనది డి) ఏదీకాదు
జవాబు : డి
వివరణ – ఆరు సూత్రాల పథకం
1. రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం అదేవిధంగా రాజధాని ప్రగతి కోసం నిధులను కేటాయించాలి. దీనికోసం ప్రణాళికలను తయారు చేయాలి. ఇందుకోసం వెనుకబడిన ప్రాంతాల ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యులతో పాటు ఇతర నిపుణులకు భాగస్వామ్యం కల్పిస్తూ రాష్ట్రస్థాయి ప్రణాళికా బోర్డును, వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి ఉపసంఘాలను నియమించాలి.
2. విద్యాసంస్థల్లో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యతనిచ్చే విషయంలో రాష్ట్రానికంతా ఒకే విధానాన్ని పాటించాలి. రాజధాని ప్రాంతంలో ఉన్నత విద్యావంతులను పెంచడానికి కేంద్ర విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలి.
3. ఒక నిర్ణీత స్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రమోషన్ల విషయంలో కూడా ఒక నిర్ణీత స్థాయి వరకు ఈ నిబంధనలు పాటించాలి
4. ఉద్యోగ నియామకాలు, సీనియారిటీ, ప్రమోషన్ వంటి విషయాల్లో వచ్చే ఫిర్యాదులను పరిశీలించడానికి ఉన్నతాధికారులు ఉన్న ఒక అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను నియమించాలి. ఈ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను రాష్ట్ర ప్రభుత్వం విధిగా అమలు చేయాలి

79. ఆరు సూత్రాల పథకం ద్వారా కింది వాటిలో తెలంగాణకు జరిగిన నష్టాలు ఏమిటి?
ఎ. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం ఈ పథకం వృథాగా మారింది
బి. ముల్కీ నిబంధనలు రద్దు చేయబడ్డాయి
సి. తెలంగాణ రీజినల్ కమిటీని రద్దు చేశారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) ఎ, బి, సి సరైనవి బి) ఎ, బి సరైనవి
సి) సి సరైనది డి) ఏదీకాదు
జవాబు : ఎ
వివరణ :
4. ఉద్యోగ నియామకాలు, సీనియారిటీ, ప్రమోషన్ వంటి విషయాల్లో వచ్చే ఫిర్యాదులను పరిశీలించడానికి ఉన్నతాధికారులు గల ఒక అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ నియమించాలి. ఈ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను రాష్ట్ర ప్రభుత్వం విధిగా అమలు చేయాలి
5. పై సూత్రాలను పాటించడంలో ఎదురయ్యే న్యాయమైన చిక్కులను, అనిశ్చిత పరిస్థితులను నివారించడానికి భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని రాష్ట్రపతికి కల్పించాలి
6. పైన సూచించిన వాటిని పాటిస్తే ముల్కీ నిబంధనలు, తెలంగాణ ప్రాంతీయ కమిటీ కొనసాగింపు అనవసరమవుతాయి

80. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1973, జనవరి 18న పీవీ నరసింహారావు తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు
2. అదేరోజు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించింది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి
వివరణ :
- రాజకీయంగా నాటి ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాల అమలుకు చేసిన కృషి వల్ల భూస్వామ్య, వ్యాపార వర్గాలు దూరమయ్యాయి.
- ముల్కీ నిబంధనలు అమలు చేసేందుకు ఆంధ్ర ప్రాంత విద్యార్థులు, ఉద్యోగుల వ్యతిరేకతను ఎదుర్కొన్నారు.
- ముఠా రాజకీయాలకు వ్యతిరేకంగా చేసిన ప్రయత్నాల వల్ల రాజకీయ శత్రువులు పెరిగారు. దీంతో ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని కేంద్ర ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి ఒత్తిడి పెరిగింది.
- ఫలితంగా 1973, జనవరి 18న పీవీ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అదే రోజు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించింది.
- 1973, సెప్టెంబర్ 1న రాష్ట్రపతి పాలన మరో ఆరు నెలలు పొడిగించారు. ఇటువంటి పరిస్థితుల్లో 1973, సెప్టెంబర్ 21న ఆరుసూత్రాల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

81. కింది వాక్యాలను పరిశీలించండి.
1. రాష్ట్రపతి వీకే రావు రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు
2. రాష్ట్రపతి పాలనకాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పీవీ నరసింహారావు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : డి
వివరణ – ఏపీలో రాష్ట్రపతి పాలన 1973, జనవరి 18న, రాష్ట్రపతి వీవీ గిరి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం ఏపీలో రాష్ట్రపతి పాలన విధించారు. రాష్ట్ర శాసనసభను రద్దు చేయలేదు. సస్పెండ్ చేసి సుప్త చేతనావస్థలో ఉంచారు. రాష్ట్రపతి పాలనకాలంలో ఏపీ గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్. గవర్నర్ సలహాదారులు వీకే రావు, హెచ్‌సీ శరిన్ 1973, జనవరి 20న 42 మంది ఏపీ–తెలంగాణ డిటెన్యూల విడుదలకు ఉత్తర్వులు ఇచ్చారు.

82. కింది వాక్యాలను పరిశీలించండి.
1. ప్రధాని ఇందిరాగాంధీ, కేంద్ర హోంశాఖ మంత్రి కేసీ పంత్ ఈ ఆరు సూత్రాల పథకాన్ని రూపొందించారు
2. 1972, అక్టోబర్ 3న సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ 'ముల్కీ రూల్స్ సక్రమమే' అని తీర్పు ప్రకటించింది
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి
వివరణ – ఆరు సూత్రాల పథకం 1973
- 1972, అక్టోబర్ 3న సుప్రీంకోర్టు ఫుల్‌బెంచ్ ముల్కీ రూల్స్ సక్రమమే అని తీర్పు ప్రకటించడంతో ఆంధ్ర – తెలంగాణ ప్రాంతంలో రాష్ట్ర విభజన ఉద్యమం ఉధృతం కావడంతో కేంద్ర ప్రభుత్వం ఇరు ప్రాంతాల నేతల్లో చీలిక తీసుకువచ్చి 1973, సెప్టెంబర్ 21న ఆరుసూత్రాల పథకాన్ని ప్రకటించింది.
- సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ ముల్కీ రూల్స్ చెల్లుతాయని ప్రకటించిన తీర్పును ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆరు సూత్రాల పథకం ద్వారా ముల్కీ రూల్స్‌ను పాతిపెట్టే ప్రయత్నం చేసింది. ప్రధాని ఇందిరాగాంధీ, కేంద్ర హోంశాఖ మంత్రి కేసీ పంత్ ఈ ఆరు సూత్రాల పథకాన్ని రూపొందించారు.

83. కింది వాక్యాలను పరిశీలించండి.
1. ఆరు సూత్రాల పథకం 32వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగ బద్ధ చట్టంగా మారింది
2. రాజ్యాంగంలోని 371 ఆర్టికల్‌కు ఆరు సూత్రాల పథకంలోని అంశాలను చట్టం చేయడం ద్వారా 371(బి), 371 (డి) నిబంధనలు ఏర్పడ్డాయి
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : ఎ
వివరణ :
- ఆరు సూత్రాల పథకాన్ని రాజ్యాంగబద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం (పార్లమెంట్) 1973, డిసెంబర్ 23న ఆమోదించడంతో, ఆరు సూత్రాల పథకం 32వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగ బద్ధ చట్టంగా మారింది.
- భారత రాజ్యాంగంలోని 371 ఆర్టికల్‌కు ఆరు సూత్రాల పథకంలోని అంశాలను చట్టం చేయడం ద్వారా 371 (డి), 371 (ఇ) నిబంధనలు ఏర్పడ్డాయి.
- 32వ సవరణ 1974, మే 3న రాష్ట్రపతి ఆమోదం లభించింది. రాజ్యాంగ సవరణ 1974, జూలై 1 నుంచి చట్టంగా మారింది. ఈ సవరణ ద్వారా ఆరు సూత్రాల పథకానికి రాజ్యాంగ సవరణలు కల్పించారు.
- ఈ సవరణ వల్ల 371 ఆర్టికల్‌లో క్లాజ్–1 తొలగించడం జరిగింది. ఈ క్లాజ్–1లో తెలంగాణ రీజినల్ కమిటీ విషయం ఉంది. అలాగే 7వ షెడ్యూల్‌లో మొదటి జాబితాలోని 63వ అంశాన్ని సవరించారు.

84. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 14(డి) రాష్ట్ర స్థాయి ఆఫీసులు – సంస్థలు (జీఎస్ఆర్ 527) – (ఇ) నోటిఫికేషన్ ద్వారా 50 రకాల రాష్ట్రస్థాయి కార్యాలయాలను ప్రకటించింది
2. 14 – ఎఫ్ హైదరాబాద్ సిటీ పోలీసు చట్టం సెక్షన్ (3), క్లాజ్ (బి) ప్రకారం హైదరాబాద్–సికింద్రాబాద్ జంట నగరాల్లోని పోలీస్ నియామకాల్లో స్థానిక నియామకాలు వర్తించవు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి
వివరణ :
రాష్ట్రపతి ఉత్తర్వుల నుంచి మినహాయింపు నిస్తూ కొన్ని కార్యాలయాలను 14వ నిబంధనలో పేర్కొన్నారు.
14 డి : రాష్ట్రస్థాయి ఆఫీసులు – సంస్థలు (జీఎస్ఆర్ 527–(ఇ) నోటిఫికేషన్ ద్వారా 50 రకాల రాష్ట్రస్థాయి కార్యాలయాలను ప్రకటించింది)
14–ఇ : 5 కోట్లకు పైబడిన మేజర్ అభివృద్ధి ప్రాజెక్ట్‌లు (జీఎస్ఆర్ 525–(ఇ) నోటిఫికేషన్ ద్వారా 14 రకాల భారీ అభివృద్ధి ప్రాజెక్ట్‌లను పేర్కొన్నారు) అయితే ఆ తరువాత కాలంలో మరో ప్రభుత్వ ఉత్తర్వు జీవో నం 455 1985, అక్టోబర్ 3 ద్వారా ఈ మేజర్ అభివృద్ధి ప్రాజెక్ట్‌లను రాష్ట్రపతి ఉత్తర్వుల పరిధిలోకి తీసుకువచ్చారు. కానీ అప్పటి వరకు జరిగిన నియామకాలకు మినహాయింపునిచ్చారు.
14 ఎఫ్ : హైదరాబాద్ సిటీ పోలీసు చట్టం సెక్షన్ (3), క్లాజ్ (బి) ప్రకారం హైదరాబాద్ – సికింద్రాబాద్ జంట నగరాల్లోని పోలీస్ నియామకాల్లో స్థానిక నియామకాలు వర్తించవు (2009, అక్టోబర్ 9న సుప్రీంకోర్టు హైదరాబాద్ ఫ్రీజోన్ అని తీర్పు చెప్పడం వల్ల తెలంగాణ ఉద్యమం మరింత ఉధృతమైంది.) తరువాత కాలంలో జీవో ఎంఎస్ నం 455 ద్వారా భారీ అభివృద్ధి ప్రాజెక్టులను రాష్ట్రపతి ఉత్తర్వు పరిధిలోకి తీసుకువచ్చారు. కానీ అప్పటివరకు జరిగిన నియామకాలకు మినహాయింపు ఇచ్చారు.

85. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 14–బి రాష్ట్ర శాఖాధిపతుల కార్యాలయాల్లోని ఏదైనా పోస్టు (ఈ ఉత్తర్వులోని అనుబంధం –1, రాష్ట్రంలోని వివిధ శాఖాధిపతుల కార్యాలయాలను 51గా గుర్తించింది)
2. 14–సి రాష్ట్రస్థాయి స్పెషల్ ఆఫీసులు – ఎస్టాబ్లిష్‌మెంట్లు (జీఎస్ఆర్ 526 – (ఇ) పేరుతో 27 రకాల స్పెషల్ ఆఫీసులను నోటిఫికేషన్ ద్వారా ప్రకటించింది)
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి
వివరణ :
14–ఎ : రాష్ట్ర సచివాలయంలోని ఏదైనా పోస్టు
14–బి : రాష్ట్ర శాఖాధిపతుల కార్యాలయాల్లోని ఏదైనా పోస్టు (ఈ ఉత్తర్వులోని అనుబంధం–1, రాష్ట్రంలోని వివిధ శాఖాధిపతుల కార్యాలయాలను 51గా గుర్తించింది)
14 సి : రాష్ట్రస్థాయి స్పెషల్ ఆఫీసులు – ఎస్టాబ్లిష్‌మెంట్స్ (జీఎస్ఆర్ 526 – (ఇ) పేరుతో 27 రకాల స్పెషల్ ఆఫీసులను నోటిఫికేషన్ ద్వారా ప్రకటించింది)

గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే స్టుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

సెక్యూరిటీ పేపర్ మిల్‌లో..

నర్మదాపురంలోని సెక్యూరిటీ పేపర్ మిల్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** వెల్ఫేర్ ఆఫీసర్, సూపర్‌వైజర్
- **విభాగాలు:** ప్రొడక్షన్, టెక్నికల్ సేఫ్టీ, ఎలక్ట్రికల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 18
- **వెబ్‌సైట్:** http://spmnarmadapuram.spmcil.com

ఐటీబీపీలో...

ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ)లో కింది మెడికల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్
- **విభాగాలు:** ల్యాబొరేటరీ అసిస్టెంట్, రేడియోగ్రాఫర్, ఫిజియోథెరపిస్ట్, డ్రెస్సర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 26
- **వెబ్‌సైట్:**https://recruitment.itbpolice.nic.in

ఎన్ఐటీటీటీఆర్‌లో...

చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీటీఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **విభాగాలు:** మెకానికల్, సీఎస్ఈ, ఈఈ, సివిల్ ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ తదితరాలు
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://www.nitttrc.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: వివరణాత్మక సమాధానాలతో జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

భారతదేశం రెండో అణ్వస్త్ర పరీక్ష ఎప్పుడు నిర్వహించింది?

గ్రూప్స్ ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ

కేంద్రక శక్తి

1. భార కేంద్రకాలను, న్యూట్రాన్లతో తాడనం చెందించి తేలిక కేంద్రకాలుగా విడగొట్టే ప్రక్రియను ఏ విధంగా పరిగణిస్తారు?
ఎ) అణుధార్మికత
బి) కేంద్రక సంలీనం
సి) కేంద్రక విచ్ఛిత్తి
డి) అణుధార్మిక క్షయం

2. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే ఐసోటోప్‌లను గుర్తించండి.
1. రేడియో కోబాల్ట్
2. రేడియో సీసియం
3. రేడియో ఇరిడియం
ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 3 డి) 1, 2, 3

3. భారత్‌లో రేడియో ఐసోటోప్‌ల ఉత్పత్తి ఏ రియాక్టర్ ఏర్పాటుతో ప్రారంభమైంది?
ఎ) అప్సర బి) సిరస్
సి) కామిని డి) ధ్రువ

4. భారతదేశం మొదటి అణ్వస్త్ర పరీక్ష జరిపిన తేదీ?
ఎ) 1974, మే 18
బి) 1974, మే 14
సి) 1975, మే 15
డి) 1974, మే 16

5. దేశ తొలి అణుపరిశోధనా రియాక్టర్?
ఎ) అప్సర బి) పూర్ణిమ
సి) జర్లీనా డి) ధ్రువ

6. కింది వాటిలో రియాక్టర్‌ను పోలిన రియాక్టర్?
ఎ) కూడంకుళం బి) సిరస్
సి) RAPP-I డి) RAPP-II

7. Atomic Minerals Directorate of Exploration and Researchని ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) బెంగళూరు
సి) హైదరాబాద్ డి) కల్పక్కం

8. భారత్‌లోని రియాక్టర్లకు అవసరమైన యురేనియం ఖనిజాన్ని వెలికితీసేందుకు ఏర్పాటైన సంస్థ?
ఎ) India Rare Earth Ltd.
బి) Nuclear Power Corporation of India Ltd
సి) Uranium Corporation of India Ltd
డి) Nuclear Fuel Complex

9. దేశంలో స్థాపించిన ఏడు ప్లాంట్లలోని 22 అణు రియాక్టర్ల మొత్తం స్థాపిత సామర్థ్యం?
ఎ) 5780 MW బి) 6780 MW
సి) 7680 MW డి) 7580 MW

10. దేశంలో శీఘ్ర ప్రజనన రియాక్టర్ల ఏర్పాటు ప్రారంభించిన సంస్థ?
ఎ) Kudamkulam Atomic Power Project
బి) Bharatiya Nabikiya Vidyath Nigam Ltd
సి) Atmoic Energy Education Society
డి) Board of Research in Nuclear Science

11. ప్రపంచంలో అతిపెద్ద యురేనియం ఎగుమతిదారు?
ఎ) అమెరికా బి) ఫ్రాన్స్
సి) కెనడా డి) ఆస్ట్రేలియా

12. CANDU రకం అణు రియాక్టర్‌ను పోలిన రియాక్టర్‌ను భారత్‌లో కింది ఏ అణు విద్యుత్ ప్లాంట్‌లో ఏర్పాటు చేశారు?
ఎ) కైగా బి) కాక్రపర్
సి) నరోరా డి) రావత్‌భట్

13. కింది వాటిలో ప్లుటోనియం ఆధారిత రియాక్టర్?
ఎ) ధ్రువ బి) సిరస్
సి) పూర్ణిమ–1 డి) పూర్ణిమ–2

14. భారతదేశం రెండో అణ్వస్త్ర పరీక్షలు చేసిన తేదీ?
ఎ) 1974, మే 18 బి) 1974, మే 11
సి) 1998, మే 11 డి) 1998, మే 18

15. కింది వాటిలో న్యూట్రాన్ సోర్స్ రియాక్టర్?
ఎ) ధ్రువ బి) జర్లీనా
సి) పూర్ణిమ డి) కామిని

16. ఎవరి ఆధ్వర్యంలో భారతదేశం రెండో అణ్వస్త్ర పరీక్షలు జరిపింది?
ఎ) అటల్ బిహారీ వాజ్‌పేయి
బి) మన్మోహన్ సింగ్
సి) ఏపీజే అబ్దుల్ కలాం
డి) కే ఆర్ నారాయణన్

17. కింది వాటిలో అతిపెద్ద పరిశోధనా రియాక్టర్?
ఎ) కామిని బి) సిరస్
సి) ధ్రువ డి) FBTR

18. భారతదేశ మూడంచెల న్యూక్లియర్ పవర్ ప్రోగ్రామ్‌ను రూపొందించింది?
ఎ) ఏపీజే అబ్దుల్ కలాం
బి) విక్రం సారాభాయి
సి) హోమీ భాభా
డి) జవహర్ లాల్ నెహ్రూ

19. మూడంచెల న్యూక్లియర్ పవర్ ప్రోగ్రాంలో భాగంగా యురేనియం 233 ఆధారిత రియాక్టర్లను ఏ అంచెలో భాగంగా రూపొందించారు?
ఎ) మొదటి అంచె
బి) రెండో అంచె
సి) మొదటి, రెండో అంచె
డి) మూడో అంచె

20. తాము వినియోగించుకొన్న దానికి మించి ఇంధనాన్ని ఉత్పత్తి చేసే రియాక్టర్లు?
ఎ) Boiled water reactors
బి) pool type reactors
సి) Breeder Reactors
డి) ఎ, బి

21. అణుధార్మికతకు ప్రమాణాలు?
ఎ) MW బి) Watts
సి) MeV డి) రూథర్‌ఫర్డ్

22. కనిష్ఠ అణుధార్మిక ప్రమాణం?
ఎ) రూథర్ ఫర్డ్ బి) బెకరెల్
సి) క్యూరీ డి) ఫారడే

23. అణు రియాక్టర్లలో నియంత్రణ కడ్డీల ఉపయోగం?
ఎ) న్యూట్రాన్ల వేగాన్ని తగ్గించడం
బి) న్యూట్రాన్లను పూర్తిగా శోషించుకోవడం
సి) అధిక న్యూట్రాన్లను శోషించుకోవడం
డి) రియాక్టర్‌ను ఆపివేయడం

24. థోరియం ఆధారిత రియాక్టర్లను మూడంచెల న్యూక్లియర్ పవర్ ప్రోగ్రాంలో భాగంగా ఏ అంచెలో రూపొందించారు?
ఎ) మొదటి అంచె బి) రెండో అంచె
సి) మూడవ అంచె డి) ఎ, బి

25. అణు రియాక్టర్లలో శృంఖల చర్య ప్రారంభమైనట్లు తెలిపే పదజాలం?
ఎ) కీలకస్థితి లేదా క్రిటికాలిటీ
బి) అణుధార్మికత
సి) అణుక్షయం
డి) బి, సి

26. కింది వాటిలో విచ్ఛిత్తి ఇంధనం కానిది?
ఎ) యురేనియం–235
బి) యురేనియం–238
సి) యురేనియం–233
డి) యురేనియం–239

27. భారతదేశం రెండో అంచె రియాక్టర్లలో యురేనియం–238 దేనిగా పరివర్తనం చెందుతుంది?
ఎ) యురేనియం–238
బి) యురేనియం–235
సి) ప్లుటోనియం–238
డి) థోరియం–239

28. యురేనియం–233ని ఉప ఉత్పన్నంగా పొందడానికి రెండో అంచె రియాక్టర్లలో ప్రవేశపెట్టే అణు ఇంధనం?
ఎ) ప్లుటోనియం–239
బి) థోరియం–239
సి) యురేనియం–239
డి) యురేనియం–235

29. అణుశక్తికి ప్రమాణాలు?
ఎ) క్యూరి బి) బెకరెల్
సి) MeV డి) MW

30. కింది వాటిలో ఐసోటోప్‌లు కలిగి ఉండే ధర్మం?
ఎ) వేర్వేరు పరమాణు సంఖ్యలు
బి) ఒకే ద్రవ్యరాశి
సి) ఆవర్తన పట్టికలో వేర్వేరు స్థానాలు
డి) ఒకే రసాయన ధర్మాలు

31. కింది వాటిలో న్యూట్రాన్లను శోషించుకొని తద్వారా కేంద్ర విచ్ఛిత్తికి లోనయ్యే అణు ఇంధనాలను రూపొందించేవి?
ఎ) విచ్ఛిత్తిశీల పదార్థాలు
బి) మితకారులు
సి) Fertile పదార్థాలు
డి) నియంత్రకాలు

32. కింది వాటిలో Fertile Materialను గుర్తించండి.
ఎ) యురేనియం–234
బి) యురేనియం–233
సి) యురేనియం–235
డి) ప్లుటోనియం–239

33. అణు రియాక్టర్లలో రక్షణ కవచం కోసం ఉపయోగించేది?
ఎ) సీసం బి) గ్రాఫైట్
సి) కాడ్మియం డి) ఇనుము

34. అణు రియాక్టర్‌లో మితకారులను వినియోగించే ప్రధాన ఉద్దేశం?
ఎ) ఉష్ణ వినిమయం చేయడానికి
బి) చురుకైన న్యూట్రాన్ల వేగాన్ని నియంత్రించడానికి
సి) రియాక్టర్లలోని వేడిని తగ్గించడానికి
డి) శృంఖల చర్యను నియంత్రించడానికి

35. భారత్‌లో ఏర్పాటైన మొదటి అంచె రియాక్టర్లలో ఉప ఉత్పన్నంగా వెలువడేది?
ఎ) యురేనియం–235
బి) యురేనియం–238
సి) ప్లుటోనియం–239
డి) యురేనియం–233

36. భారత్‌లోని మూడంచెల అణుశక్తి కార్యక్రమంలో భాగంగా మొదటి అంచె రియాక్టర్లను వేటి ఆధారిత రియాక్టర్‌లుగా రూపొందిస్తున్నారు?
ఎ) సహజ యురేనియం
బి) యురేనియం–233
సి) థోరియం
డి) ప్లుటోనియం–239

37. కింది వాటిలో అణురియాక్టర్‌లో ఇంధనంగా ఉపయోగించే వెలికితీతలో బాధ్యత వహించే సంస్థ?
ఎ) NPCIL బి) UCIL
సి) AMD డి) IGCAR

38. రియాక్టర్లకు సంబంధించి వేటి ఏర్పాటులో సాంకేతిక సహాయం అందించిన దేశాల జతల్లో సరికానిది గుర్తించండి.
ఎ) తారాపూర్–USA
బి) కూడంకుళం–రష్యా
సి) జైతాపూర్–ఫ్రాన్స్
డి) రావత్‌భటా–స్వదేశీ పరిజ్ఞానం

39. ఒక రసాయన మూలకాన్ని మరో మూలకంగా మార్చడమే?
ఎ) పరివర్తన
బి) రేడియోధార్మికత
సి) గాల్వనైజేషన్
డి) కార్బొనిఫికేషన్

40. కింది రియాక్టర్ల సామర్థ్యాల ఆధారంగా సరిగ్గా జతపరచనిది గుర్తించండి.
ఎ) జర్లీనా–100 Watt
బి) అప్సర–1 MW
సి) ధ్రువ – 100 MW
డి) PFBR–50 MW

41. కామిని రియాక్టర్ క్రిటికాలిటీకి చేరుకొన్న తేదీ?
ఎ) 1996, అక్టోబర్ 29
బి) 1996, అక్టోబర్ 30
సి) 1996, అక్టోబర్ 28
డి) 1996, అక్టోబర్ 31

42. ఐసోటోపులు అంటే?
ఎ) ఒకే ద్రవ్యరాశి సంఖ్య
బి) ఒకే స్థానం
సి) ఒకే ద్రవ్యరాశి సంఖ్య, ధర్మాలు
డి) ఒకే రసాయన ధర్మాలు

43. కింది వాటిలో తప్పు జతను గుర్తించండి.
ఎ) ECIL–హైదరాబాద్
బి) UCIL–సింగ్‌భమ్
సి) NPCIL–బెంగళూరు
డి) BHAVANI–కల్పక్కం

44. కింది వాటిలో ముంబైలో స్థాపించినది?
ఎ) అణుశక్తి సంఘం
బి) భారజల బోర్డు
సి) హోమీ భాభా జాతీయ సంస్థ
డి) Variable Energy Cyclotron Centre

45. Department of Atomic Energy ఏర్పాటైన సంవత్సరం?
ఎ) 1948 బి) 1952
సి) 1954 డి) 1956

46. కింది ఏ రకమైన రియాక్టర్లలో ఉష్ణ నియామకారులు కనిపించవు?
ఎ) Gas Cooled Reactors
బి) Water Cooled Reactor
సి) Boiling Water Reactor
డి) Liquid Metal Cooled Reactor

జవాబులు

1.సి	2.డి	3.ఎ	4.ఎ
5.ఎ	6.సి	7.సి	8.సి
9.బి	10.బి	11.సి	12.డి
13.సి	14.సి	15.డి	16.సి
17.సి	18.సి	19.డి	20.సి
21.డి	22.సి	23.సి	24.సి
25.ఎ	26.బి	27.సి	28.బి
29.సి	30.డి	31.సి	32.ఎ
33.ఎ	34.బి	35.సి	36.ఎ
37.సి	38.డి	39.ఎ	40.డి
41.ఎ	42.బి	43.సి	44.డి
45.సి	46.సి		

తెలుగు అకాడమీ సౌజన్యంతో..